This Question Paper consists of 22 questions and 8 printed pages.
8 పుటలున్న ఈ ప్రశ్నపత్రములో 22 ప్రశ్నలున్నవి.

Roll No.
రోల్ నెం.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

Code No.
కోడ్ నెం. **67/S/A/T**

SET/సెట్ **A**

# TELUGU
# తెలుగు
# (205)

**Day and Date of Examination :**
**(పరీక్ష యొక్క తేదీ మరియు సమయము)**

**Signature of Invigilators :**
**(ఇన్విజిలేటర్ల యొక్క సంతకము)**

1. ______________________

2. ______________________

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు మీకు ఇచ్చిన సమాధాన–పత్రంలో మాత్రమే సమాధానాలు రాయాలి.
2. ఈ ప్రశ్నపత్రాన్ని చదవడానికి **15** నిమిషాల సమయం కేటాయించబడింది. ప్రశ్నపత్రం మధ్యాహ్నం **02.15** p.m. గంటలకు పంపిణీ చేయబడుతుంది. మధ్యాహ్నం **02.15** p.m. నుండి **02.30** p.m. గంటల వరకు, విద్యార్థులు ప్రశ్నపత్రాన్ని మాత్రమే చదువుతారు మరియు ఈ వ్యవధిలో సమాధాన–పత్రం పై ఎలాంటి జవాబులు రాయరాదు.
3. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.
4. ప్రశ్నాపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలోని పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుసక్రమంలో ఉన్నది, లేనిది కూడా సరిచూచుకోవాలి.
5. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **(అ)**, **(ఆ)**, **(ఇ)** మరియు **(ఈ)** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలో రాయాలి.
6. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయం **కేటాయించలేదు**. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువులోగా జవాబులు రాయాలి.
7. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
8. ప్రశ్నపత్రం కోడ్ నెం. **67/S/A/T-A** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU

## తెలుగు

## (205)

సమయం : **3** గంటలు ] [ గరిష్ట మార్కులు : **100**

**సూచనలు :** (i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు మార్కులు సూచించడం జరిగింది.

(iii) ప్రతి బహుళైచ్ఛిక ప్రశ్నకు ఒక్కొక్క మార్కు.

---

### భాగం - అ

ప్రశ్న సంఖ్య **1 :** క్రింది ప్రశ్నలకు **నాలుగు** సమాధానాలున్నాయి. వాటిలో **సరైన** సమాధానాన్ని గుర్తించి, దాని సంకేతాన్ని పక్కనున్న కుండలిలో రాయండి. **10x1=10**

**1.1** వాహిని అనగా :

(అ) చెరువు (ఆ) సముద్రం (ఇ) వారధి (ఈ) నది

**1.2** క్రింది పదాలను నిఘంటుక్రమంలో కూర్చిన సమాధానాన్ని ఎన్నుకోండి.

(i) పాతాలు (ii) పల్లవి (iii) పేజీ (iv) పైకం

(అ) (iv), (i), (iii), (ii) (ఆ) (ii), (i), (iii), (iv)

(ఇ) (iii), (ii), (iv), (i) (ఈ) (i), (iii), (ii), (iv)

**1.3** తెలుగు భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని అన్నవారు :

(అ) పాశ్చాత్యులు (ఆ) ఆంధ్రులు (ఇ) భారతీయులు (ఈ) మహమ్మదీయులు

**1.4** సుఖదు:ఖాలను లెక్కించక కృషి చేసేదెవరు ?

(అ) సోమరి (ఆ) కార్యసాధకుడు (ఇ) అవివేకి (ఈ) బలశాలి

**1.5** ప్రత్యుత్తరం అనే పదానికి అర్థం :

(అ) ఉపకారం చేయడం (ఆ) ఉత్తరం రాయడం

(ఇ) పత్తి విత్తడం (ఈ) సమాధానం చెప్పడం

**1.6** తాలింఖానా అనగా :

(అ) కత్తియుద్ధాలు చేసే స్థలము (ఆ) సాముగరిడీలు చేసే స్థలం

(ఇ) గుర్రపు స్వారీ చేసే స్థలము (ఈ) జెట్టీల విశ్రాంతి స్థలం

1.7 ప్రహ్లాద చరిత్రము పాఠంలో శిక్ష అనే పదానికి అర్థం :

(అ) దండన (ఆ) విద్య (ఇ) బోధ (ఈ) నీతి

1.8 అనలము అంటే :

(అ) అగ్ని (ఆ) అనిలము (ఇ) ఉదకము (ఈ) ఆకాశం

1.9 ఇనవంశోద్భవుడు :

(అ) జనకుడు (ఆ) విశ్వామిత్రుడు (ఇ) రాముడు (ఈ) నృపనందనులు

1.10 తిమ్మక్క రచనలోని ఛందము :

(అ) మంజరీద్విపద (ఆ) సీసం (ఇ) వృత్తాలు (ఈ) ఏదీ లేదు

ప్రశ్న సంఖ్య **2** : క్రింది వాక్యాల్లోని భావార్థం / సమాధానం అవునో, కాదో నిర్ణయించండి. **5x1=5**

**2.1** నామధేయము అనగా పేరు (అవును / కాదు)

**2.2** సహస్రదళమనగా వందరేకులు (అవును / కాదు)

**2.3** వేగినం అంటే నిదానం (అవును / కాదు)

**2.4** కేలు అంటే చేయి (అవును / కాదు)

**2.5** మొల్ల క్రీస్తుశకం 16వ శతాబ్దానికి చెందిన కవయిత్రి (అవును / కాదు)

ప్రశ్న సంఖ్య **3** : క్రింది పదాలను జతపరచండి. **5x1=5**

| | | విభాగం – క | | విభాగం – గ |
|---|---|---|---|---|
| **3.1** | (అ) | కళాప్రపూర్ణగా గౌరవం | (a) | శ్రీనాథుడు |
| **3.2** | (ఆ) | అఖిల భారత కవయిత్రి | (b) | కవయిత్రి మొల్ల |
| **3.3** | (ఇ) | కవిత్వంలో స్త్రీ, పురుషులు | (c) | ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ |
| **3.4** | (ఈ) | ఆంధ్రమహాభాగవతం | (d) | దాశరథి |
| **3.5** | (ఉ) | భీమేశ్వర పురాణం | (e) | బమ్మెర పోతన |

ప్రశ్న సంఖ్య **4** : క్రింది వాక్యాల్లోని ఖాళీలను సరైన పదాలతో/ సమాధానంతో పూరించండి. (ఒక విభాగం మాత్రమే ఎన్నుకోండి). **5x1=5**

**విభాగం - అ**

**4.1** గిరిజనులు __________ కపటం ఎరుగనివారు.

**4.2** విజయనగర రాచనగళ్ళలో __________ ను పెంచుచుండిరి.

**4.3** లేపాక్షి బసవయ్య లేచి రావయ్య అన్న గీత రచయిత __________.

**4.4** స్వభాష వ్యాసకర్త __________.

**4.5** చదువుకోసం __________ మానుకోవాలి.

**లేదా**

**విభాగం - ఆ**

**4.1** __________ , శిశుర్వేత్తి, వేత్తిగాన రసం ఫణి అని పెద్దలంటారు.

**4.2** శత్రు సైన్యానికి చిక్కకుండా విజయనగర సైనికులు శరీరమంతా __________ పూసుకునేవారు.

**4.3** భారతదేశానికి మొట్టమొదటి స్వర్ణపతకం కోసం __________ శ్రమించారు.

**4.4** సుమతీ శతకకర్త __________.

**4.5** భిన్న సంస్కృతులకు __________ దేశం కాణాచి.

ప్రశ్న సంఖ్య **5** : క్రింది పదాలకు సరియైన వ్యతిరేకార్థక బోధక పదాలను గుర్తించి రాయండి. **5x1=5**

**5.1** స్తుతించు (పొగుడు/నిందించు)

**5.2** అర్థము (వ్యర్థము/అనర్థము)

**5.3** ప్రతిష్ట (కీర్తి/అప్రతిష్ట)

**5.4** ధర్మం (అధర్మం/సుధర్మం)

**5.5** ఆస్తికుడు (హస్తికుడు/నాస్తికుడు)

ప్రశ్న సంఖ్య **6** : క్రింది పదాలలోని ప్రకృతులకు వికృతులు, వికృతులకు ప్రకృతులు రాయండి. **5x1=5**

**6.1** వంగడము __________

**6.2** ఆకాశము __________

**6.3** పుణ్యం __________

**6.4** కక్ష __________

**6.5** కత __________

ప్రశ్న సంఖ్య 7 : క్రింది పదాలకు పర్యాయపదాలు రాయండి. **5x1=5**

**7.1** భూపాలుడు

**7.2** సొంపు

**7.3** చాంచల్యం

**7.4** కోదండము

**7.5** అనలం

ప్రశ్న సంఖ్య 8 : క్రింది పదాలకు నానార్థాలు రాయండి. **5x1=5**

**8.1** సత్త్వము

**8.2** మిత్రుడు

**8.3** రాజు

**8.4** ఉత్తరము

**8.5** చాపము

ప్రశ్న సంఖ్య 9 : క్రింది జాతీయాలను ఉపయోగించి మీ సొంత వాక్యాలు రాయండి. **5x1=5**

**9.1** మనసుపడు

**9.2** బుద్ధి చెప్పుట

**9.3** దు:ఖం పొర్లుకుంటూ రావడం

**9.4** వెన్న ముద్దలా

**9.5** మోకరించు

**భాగం - ఆ**

ప్రశ్న సంఖ్య 10 : ఈ క్రింది వాటిల్లో **ఒక** వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి వివరించండి. **2**

**10.1** సుదతీ నూతన మదనా
మదనాగ తురంగ పూర్ణమయసదనా

**లేదా**

**10.2** సైనిక నికాయము కాయము మరచి పోరాడుచున్నది.

ప్రశ్న సంఖ్య **11** : క్రింది పద్యపాదాల్లో **ఒకదానిని** ఎన్నుకొని గణవిభజన చేసి, అది ఏ పద్యపాదమో తెల్పండి. **2**

**11.1** వెలుతురు బాకు తాకిడికి విచ్చిన చిక్కని కాళ రాత్రి గుం.

**లేదా**

**11.2** వారయ పథ్యమే దియగు నవ్విధ మేర్పడ నిశ్చయించుమా.

ప్రశ్న సంఖ్య **12** : ఈ క్రింది వాటిల్లో **ఏవేని రెండు** సమాస పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసం పేరు తెల్పండి. **2x1=2**

**12.1** నృపనందనులు

**12.2** ముజ్జగములు

**12.3** ఆంధ్రదేశము

**12.4** ధర్మార్థములు

ప్రశ్న సంఖ్య **13** : ఈ క్రింది వాటిలో **రెండింటిని** విడదీసి, సంధి పేరు రాయండి. **2**

**13.1** పెంచుమన్నా

**13.2** విహగేంద్రుడు

**13.3** ఒక్కొక్క

**13.4** మునీంద్రుడు

ప్రశ్న సంఖ్య **14** : ఈ క్రింది భాషాంశాల్లో **రెండింటిని** వివరించండి. **2**

**14.1** విశేషణాలు

**14.2** క్రియ

**14.3** వర్తమానకాలం

**14.4** సంయుక్తకాలం

ప్రశ్న సంఖ్య **15** : ఈ క్రింది వాటిలో **రెండింటికి** వ్యుత్పత్త్యర్థాలు రాయండి. **2x1=2**

**15.1** భూమీశాత్మజ

**15.2** నిర్జరులు

**15.3** గిరిజనులు

**15.4** పంకజము

ప్రశ్న సంఖ్య **16** : క్రింది అంశాల్లో **ఒకదాన్ని** ఎన్నుకొని **వంద** పదాలకు మించని వ్యాసం లేదా లేఖ రాయండి. **5**

**16.1** విద్యారంగంలో సాంకేతిక పరిజ్ఞానం – ప్రయోజనాలు.

**16.2** నీకు నచ్చిన ఒక కవి గురించి తెలియజేస్తూ, ఎందుకు ఇష్టమో తెలపండి.

**16.3** మీ క్షేమ సమాచారాన్ని తెలియజేస్తూ, ఢిల్లీలో నివాసం ఉంటున్న మీ మామగారికి ఒక లేఖ రాయండి.

**16.4** మీ వీధిలో విద్యుద్దీపాలు పెట్టించమనికోరుతూ, మీ మునిసిపల్ కమీషనర్ గారికి అర్జీ రాయండి.

ప్రశ్న సంఖ్య **17** : ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, క్లుప్తంగా భావాన్ని రాయండి. **1x4=4**

**17.1** గంగిగోవు పాలు గరిటెడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తికలుగు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమా!

**లేదా**

**17.2** ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

జానపద సాహిత్యం ప్రాచీనమైంది. జానపద సాహిత్యం : మౌఖిక సాహిత్యమని, మౌఖికేతర సాహిత్యమని రెండు విధాలు. మౌఖిక సాహిత్యంలో గేయాలు, కథా గేయాలు, సామెతలు, పొడుపు కథలు, జానపద కథలు అనే ఉపవిభాగాలు ఉన్నాయి. సామెతలు వచన విభాగానికి చెందినవి, తరతరాల మానవుల అనుభవాలకు సామెతలు ప్రతీకలు.

**ప్రశ్నలు :** **4x1=4**

1. ప్రాచీనమైన సాహిత్యం ఏది ?
2. జానపద సాహిత్యాన్ని ఎన్ని విధాలుగా విభజింపవచ్చు ? అవి ఏవి ?
3. సామెతలు ఏ విభాగంలో చేరుతాయి ?
4. సామెతలు వేటికి ప్రతీకలు ?

ప్రశ్న సంఖ్య **18** : ఈ క్రింది పద్యాల్లో **ఒక** పద్యానికి ప్రతిపదార్థ, తాత్పర్యం రాయండి. **5**

**18.1** ఒకచో నేలను బవ్వళించు, నొకచో నొప్పారు పూసజ్జపై
నొకచో శాకము లారగించు, నొకచో నుత్కృష్ట శాల్యోదనం
ఒకచో బొంతధరించు, నొక్కొక్కతరిన్ యోగ్యాంబర శ్రేణి, లె
క్కకు రానీయడు కార్యసాధకుడు దు:ఖంబు సుఖంబున్ మదిన్.

**లేదా**

**18.2** పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్
మిత్రత్వంబున బుద్దినెప్పి దురితోన్మేషంబు వారింతు రే
శత్రుత్వంబుఁదలంప రెట్టియెడ నా సౌజన్య రత్నాకరున్
బుత్రున్ లోక పవిత్రుఁదండ్రి నెగులుం బొందింప నెట్లోర్చెనో!

ప్రశ్న సంఖ్య **19** : ఈ క్రింది వాటిల్లో **రెండు** ప్రశ్నలకు **యాభై** పదాల్లో సమాధానాలు రాయండి. **2x3=6**

**19.1** 'రఘుపతి రాఘవ రాజారాం' – భిన్నత్వంలో ఏకత్వం పాఠం ద్వారా మీరు తెలుసుకున్న గాంధీజీ భావాన్ని తెలపండి.

**19.2** కృష్ణుడు వీధిముఖం చూడటానికి ఎందుకు వెనుకంజవేశాడు ?

**19.3** 'కవిత్వం ఆచంద్రార్కం' ఉంటుంది – వివరించండి.

**19.4** శతక లక్షణాలను ఉదాహరణలతో వివరించండి.

ప్రశ్న సంఖ్య **20** : ఈ క్రింది వాటిలో **ఒక** ప్రశ్నకు **వంద** మాటల్లో సమాధానం రాయండి. **1x6=6**

**20.1** మహేంద్రోదయం గేయ ప్రాశస్త్యాన్ని తెలపండి.
'నేనురా తెలంగాణా నిగళాలు తెగగొట్టి' అనే పద్యంలో దాశరథి పాడిన 'మహేంద్ర సౌభాగ్య గీతి ఏమిటి ?

**20.2** లలితకళలు అంటే ఏమిటి ? వాటి ప్రయోజనాలు ఏమిటో తెలపండి.

ప్రశ్న సంఖ్య **21** : ఈ క్రింది వాటిల్లో **రెండు** ప్రశ్నలకు **యాభై** మాటల్లో జవాబులు రాయండి. **2x3=6**

**21.1** మద్రాసుకు వెళ్ళే రైల్లో పార్వతీశం అనుభవాలేమిటి ?

**21.2** మార్సెయిల్స్–సూయజ్ కాలువ మధ్యస్టీమరు ప్రయాణంలో పార్వతీశం అనుభవాలేమిటి ?

**21.3** పార్వతీశం ఇంగ్లాండుకు ఎందుకు వెళదామనుకున్నాడు ?

**21.4** టామస్ కుక్ కంపెనీవారు పార్వతీశానికి కల్గించిన సౌకర్యాలేమిటి ?

ప్రశ్న సంఖ్య **22** : ఈ క్రింది వాటిల్లో **ఒక** ప్రశ్నకు **వంద** మాటల్లో సమాధానం రాయండి. **1x6=6**

**22.1** ఇంగ్లాండులో ఏయే ఇబ్బందులు కలుగవచ్చునని పార్వతీశం ఊహించాడు ?

**22.2** పార్వతీశం వ్యక్తిత్వాన్ని తెలియజేయండి.

**- o 0 o -**